# ప్రజా సేవకుడిని గెలిపించుకోవాలి



గరిడేపల్లి : కీతవారిగూడెంలో ఎమ్మెల్యే సైదిరెడ్డికి హారతులిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

- ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం అందించిన ఘనత బీఆర్‌ఎస్‌దే
- సాగర్ డెడ్ స్టోరేజ్‌లోనూ నీటి విడుదల
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- గరిడేపల్లి మండలంలో విస్తృత ప్రచారం

గరిడేపల్లి, నవంబర్ 26 : ప్రజా సేవకుడిని గుర్తించి వచ్చే ఎన్నికలో గెలిపించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని రాయినిగూడెం, కీతవారిగూడెం, తాళ్లమొల్కాపురం, రేగులగడ్డ తండా, కొత్త గూడెం, లచ్యాతండా, రంగాపురం, వెలిదండ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. నియోజకవర్గంలో 20 ఏండ్లలో జరుగని అభివృద్ధిని కేవలం నాలుగేండ్లలో చేసి చూపానన్నారు. రైతులకు రైతు బంధు, బీమా అందించడంతో పాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాను అందిస్తున్న ఘనత బీఆర్‌ఎస్‌దేనన్నారు. వానాకాలం వరి సాగు చివరి దశలో నీరు లేక పొలాలు ఎండుతున్న తరుణంలో సాగర్ డెడ్ స్టోరేజ్‌లో ఉన్నా సీఎం కేసీఆర్‌తో మాట్లాడి నీరు ఇప్పించామన్నారు. ఉత్తమ్ దంపతులకు పదవీ వ్యామోహం తప్ప ప్రజలపై ప్రేమ లేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే వారు ఇక్కడికి టూరిస్టు నేతల్లా వస్తారన్నారు. తనది ప్రజలకు సేవ చేయాలనే అభిమతమని, అందుకే నియోజకవర్గంలో గతంలో జరగని అభివృద్ధిని చేసి చూపానన్నారు. జనాల్లో బలం లేని ఉత్తమ్ రోలర్, రోటీ మేకర్, ట్రాక్టర్ వంటి గుర్తులను పెట్టించి అక్రమంగా గెలిచేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తాను ఎల్లప్పుడూ అభివృద్ధి గురించే ఆలోచిస్తానన్నారు. గోదావరి జలాలు తెచ్చి హుజూర్‌నగర్ ప్రాంత రైతుల పొలాలను పారించడమే తన ధ్యేయమన్నారు. అదేవిధంగా మూసీ నీటిని సాగర్ కాల్వలోకి పోయించి ఈ ప్రాంత రైతులకు కరువు అనేది లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇవ్వన్ని జరుగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



ప్రచారానికి హాజరైన జనం

### సీఎం కేసీఆర్‌తోనే సకల సౌలత్‌లు – కాసోజు శంకరమ్మ

రైతులకు కడుపు నిండా తిండి, కంటి నిండా నిద్ర సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని, అంత మంచి పనులు చేసిన బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే ఉత్తమ్ నియోజకవర్గానికి చేసిందేమిటో చెప్పి ఓట్లు అడగాలన్నారు. సాగు, తాగు నీరు, విద్య, వైద్యమే మనుషులకు ప్రధానమని వాటి లోటు లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఎం కేసీఆర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, నాయకులు మాశెట్టి శ్రీహరి, మన్సూర్ అలీ, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కుక్కడపు గుర్వయ్య, ఏఎంసీ డైరెక్టర్లు పెండెం వీరయ్య, పిడమర్తి అంజి, కీతవారిగూడెం సర్పంచ్ కీత జ్యోతీరామారావు, సంకబుడ్డి నర్సయ్య, పోలేపల్లి ఆనంద్‌బాబు, మండవ నాగేశ్వర్‌రావు, దాసరి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల నాయకులు యరగాని గుర్వయ్య, బెక్కం విజయ్, కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

### ప్రచారానికి ఊరూరా ఘన స్వాగతం

ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారానికి అన్ని గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులిచ్చి స్వాగతం పలికారు. ముందుగా రాయినిగూడెంలో గల రామాలయంలో పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో మహిళలు శానంపూడి సైదిరెడ్డిని పలకరించేందుకు, కరచాలనలు చేసేందుకు పోటీపడ్డారు.

## అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు : సీఐ

కోదాడ రూరల్, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్ అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ రాము అన్నారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం వారితో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరుగనున్న పోలింగ్‌లో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, సోషల్ వర్కర్లు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐలు రామాంజనేయులు, యాదవేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ మూడో వారంలో నల్లగొండ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

రామగిరి, నవంబర్ 26: రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి హైదరాబాద్, నల్లగొండ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ మూడో వారంలో జిల్లా స్థాయి సైన్స్, గణితం అండ్ పర్యావరణ ఎగ్జిబిషన్, ఇన్‌స్పైర్ –మనక్ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శనలో ప్రధాన అంశం – 'సమాజం కోసం సైన్స్ అండ్ టెక్నాలజి' వీటిలో ఉప అంశాలు 1. ఆరోగ్యం 2. జీవితం (పర్యావరణానికి జీవన శైలి) 3. వ్యవసాయం 4. సమాచారం అండ్ రవాణా 5. కంప్యూటేషనల్ థింకింగ్‌లో ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు. అలాగే డీఈడీ, బీఈడీ విద్యార్థుల నుంచి, ఉపాధ్యాయుల నుంచి నూతన ఆవిష్కరణలతో కూడిన బోధన సామగ్రిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతినిగాని 98485 78845 సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# బీఆర్‌ఎస్ గెలుపునకు ఇంటింటికి ప్రచారం



హుజూర్‌నగర్ రూరల్ : అమరవరంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మఠంపల్లి : ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ పార్వతీ, బీఆర్‌ఎస్ శ్రేణులు

మఠంపల్లి, నవంబర్ 26 : హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ కోరారు. మండలంలోని కృష్ణతండాలో ఆదివారం ఆమె ఎమ్మెల్యే సైదిరెడ్డి తల్లి సత్యవతితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి కృషితో నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీలు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు కల్పించబడ్డాయని తెలిపారు. నిరంతరం అభివృద్ధికి పాటు పడుతున్న బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి రమావత్ రవీంద్రనాయక్, కృష్ణతండా సర్పంచ్ బాణోతు రామారావు, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనునాయక్, శంకర్‌నాయక్, భజన్‌నాయక్, సైదానాయక్, మాజీ ఉప సర్పంచ్ బి.పాండునాయక్, భద్రునాయక్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాలకవీడు : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని బొత్తలపాలెం, లాలితండా, బెట్టెతండా, కోమటికుంట గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. హుజూర్‌నగర్ సమగ్రాభివృద్ధికి తోడ్పడిన ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో నాయకులు ధీరావత్ రవినాయక్, ఎంపీటీసీ బండావత్ యశోద, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బండావత్ రామరావు, లక్ష్మీనారాయణ, దాదేఖాన్, బోగాల వీరారెడ్డి, అందె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని వేపల సింగారం, మర్రిగూడెం, లింగగిరి, బూరుగడ్డ, లక్కవరం, అమరవరం, గోపాలపురంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పేదలకు మేలు చేసేలా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సలీమా రంజాన్, అన్నెం శిరీష, గుండెపంగు సౌజన్య, నరేశ్, ఎంపీటీసీ రాజారావు, నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, నర్సింహారావు, అలీ, నాగలింగం, పరశురాం, కొండారెడ్డి, ఉదయ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో ఆదివారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ, దొంతిరెడ్డి పద్మ, దొడ్డ నర్సింహారావు, నగేశ్ రాథోడ్, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, పిచ్చ య్య, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్మానసీర్, దొంగరి మంగమ్మ, మైనార్టీ నాయకులు షఫీ పాల్గొన్నారు.



పాలకవీడు : కోమటికుంట గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



హుజూర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు